## రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 5
డిసెంబర్ 2024



# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం



- ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు
- దర్శనం తిలకించి తరించిన భక్తజనం.
- వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం.
- రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి.







# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

- రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి
- సత్తుపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం పనులకు శంకుస్థాపన, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

**రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి**

**సత్తుపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం పనులకు శంకుస్థాపన,**

**కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం:** రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు. బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగూడెం-పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు నేడు పంటల మయం చేశామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సోసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు. రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు, రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు. రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు. అనంతరం సత్తుపల్లి మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

**ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం తిలకించి తరించిన భక్తజనం.**

**వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం.**

**రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి.**



**భద్రాద్రి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఎఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు. గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.

**వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .**

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

## కళ్ళ పరిరక్షణకు తగిన జాగ్రత్తలు అవసరం



సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.

కళ్ళ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, శరత్ మాక్సివిజన్ ఆసుపత్రి వైద్య సిబ్బంది తెలిపినారు. శుక్రవారం సత్తుపల్లి లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఉచిత నేత్రవైద్య శిబిరాన్ని ఆసంఘ ప్రధాన కార్యదర్శి బద్రుద్దీన్ ప్రారంభించారు. అనంతరం కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన శిబిరాన్ని ఉద్దేశించి వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారిలో వృద్ధాప్యం, అనారోగ్య కారణాల వల్ల నేత్ర సమస్యలు ఎదురౌతాయనీ,ముఖ్యంగా షుగర్,బిపి,వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్న వారు ప్రతి ఆరునెలలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కేశవరెడ్డి,బద్రుద్దీన్ లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో వంద మందికి కంటి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఉచితంగా ఏర్పాటు చేసే వైద్య శిపరాన్ని విశ్రాంతి ఉద్యోగులు సద్విని చేసుకోవాలని కోరారు. ఈ వైద్యశిబిరంలో ఆసుపత్రి సిబ్బంది విక్రమ్ సింగ్,బాషా,ప్రశాంత్,శ్రీకాంత్,విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, సీనియర్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి వెంకటరత్నం, ప్రకాశరావు, సాంబశివరెడ్డి, రత్తయ్య,బాలశౌరి,సత్యనారాయణ రెడ్డి, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి వేడుకల్లో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగిన ముక్కోటి వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పాల్గొన్నారు. స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని చూసి తరించారు. ముక్కోటి దేవతల ఆశీస్సులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి, రాష్ట్ర నాయకురాలు విజయబాయి తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ బిక్ష పెట్టింది నాకు సత్తుపల్లి అభివృద్ధిలో ముందు ఉంచుతాను మంత్రి తుమ్మల.













**-రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత మంత్రి తుమ్మల, ఎంఎల్ఏ మట్టా.**

**-రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి**

**-నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి.**

సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ,జౌళి పరిశ్రమ, సహకార శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం పనులకు శంకుస్థాపన, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను శుక్రవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా,ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఆయనఅన్నారు. మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు. బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు 1.20 కోట్లు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు3 కోట్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ రు..23 లక్షల గోదాం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా కొత్తగూడెం పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు,నేడు పంటల మయం చేశామని తెలిపారు. నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని, ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సోసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు.రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు, రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు. రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు,చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు. అనంతరం వేంసూర్ రోడ్ లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు అదేవిధంగా మోడ్రన్ దోభి ఘాట్, సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోదాం కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామంలో బీటి రోడ్డు, సహకార సంఘం భవనం నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, సహకార సంఘం ద్వారా రైతులు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మన వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా రైతు గనుక, రైతుల కష్టనష్టాలు తెలుసుకొని దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని అన్నారు. సన్న రకం వడ్లకు బోనస్ అందించడం వల్ల ప్రతి రైతుకు ఎకరానికి 10 నుంచి 15 వేల వరకు లాభం వచ్చిందని అన్నారు. రైతులు పండించే పంటకు బీమా కల్పించే దిశగా ప్రభుత్వం పూర్తి ప్రీమియం చెల్లిస్తూ పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారని, త్వరలో యాతాలకుంట వద్ద టన్నెల్ పూర్తి చేసుకుని సత్తుపల్లి, వేంసూరు మండలాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు అభివృద్ధి పనుల కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధులు, రైతులకు ఉపయోగపడే చెక్ డాం, పొలాలకు వెళ్లే దారులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం సత్తుపల్లి మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,చెక్కులను మంత్రి ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు తుమ్మూరి శ్రీరాం ప్రసాద్, సొసైటీ సీఈఓ బరంపూడి వెంకటేశ్వరరావు, సిబ్బంది రాంబాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,మట్టా చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, గాదే చెన్నారావు, పువ్వాళ్ళ ఉమా,శివ వేణు,కార్యవర్గ సభ్యులు, గండ్ర విజయ్ సారధి రెడ్డి,సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి బ్రిలియంట్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు.






కారేపల్లి,జనవరి10,ప్రజా జ్యోతి:

సంక్రాంతి పండగను పురస్కరించుకుని సింగరేణి మండల కేంద్రం లోని బ్రిలియంట్ స్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు డ్యాన్స్ , ఫ్యాన్సీ డ్రెస్,రంగోలి,పోటీ కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వర రావు మాట్లాడుతూ , మన సంస్కృతి ,సంప్రదాయాలు పండుగల ద్వారా కాపాడుకుంటున్నం ,అన్ని పడుగలలో కన్నా సంక్రాంతి కి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది,రైతులు పండించిన పంట చేతికి వచ్చే సందర్భం ,సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే సమయం,కావున ఈ పండుగను కుటుంబ సభ్యులు అంతా కలిసి మెలిసి ఎంతో అందంగా జరుపుకుంటారు,విద్యార్థులు అందరూ మన సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ క్రమశిక్షణ తో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చు,అని ,ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా పాఠశాల లో విద్యను అందించి వారిలో నైపుణ్యాలను మెరుగుపరచి వారిని సమాజానికి అందించే బాధ్యత మా స్కూల్ ది అని అన్నారు , ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు,తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# నాగవరపాడు పాఠశాలలో ముగ్గులు పోటీలు

**-రంగవల్లులుతో అలరించిన విద్యార్థులు**

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ రోజు నాగవరపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహం గా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రంగవల్లులతో అలరించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సంగారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక .ఇది రైతుల పండగ .కొత్త ధాన్యం ఇంటికి వచ్చి రైతులందరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా మా పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహం గా పాల్గొన్నారని ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సోలేషన్ బహుమతిని అందించామని పేర్కొన్నారు.అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు తోక కృష్ణయ్య సిహెచ్ వి రవికుమార్ డి లింగయ్య జి నాగేంద్రమ్మలక్ష్మి అంగన్వాడి సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి సీఐ కిరణ్.

సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.



చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,కుటుంబాలకు దగ్గరగా ఉండాలని పట్టణ సీఐ టీ.కిరణ్ అన్నారు. శుక్రవారం పేకాట,జూదం కోడిపందాలు నిర్వహించే వారిని సుమారు 30 మందిని పిలిపించి,వారికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలు వీడి, కుటుంబాలకు దగ్గరవడంతో చెడు చేయాలని అనిపించదని, ఇలాంటి వ్యసనాలకు దగ్గర అయితే కుటుంబం చిన్న,భిన్నమే, కాక అప్పుల పాలై కుటుంబ సభ్యులు దూరం అవుతారని తెలిపారు. ఏదో లాభం వస్తుంది అని ఆశించి, పోతే ఉన్నవి కూడా పోయి మనశ్శాంతి లేకుండా టెన్షన్ పడే పరిస్థితి వస్తుందని, దయచేసి పేకాట కోడిపందాలు ప్రోత్సహించవద్దు అని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని వారికి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి మంచి మార్గంలో ఉంచేందుకు, పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ కేంద్రాలు ఉన్నాయని, చెడు అలవాట్లకు బానిస అయితే కచ్చితంగా మీరు 100 కు డయల్ చేసి వివరాలు చెప్తే, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మంచి నడవడిలో ఉండేటట్టు ఏర్పాటు చేస్తామన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జనసేన పార్టీ అధ్యక్షుడు కన్నా

రఘునాథపాలెం ప్రజా జ్యోతి



ముక్కోటి ఏకాదశి సందర్భంగా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం నందు శుక్రవారం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నందు. జనసేన మండల అధ్యక్షుడు సచ్చు స్రవంతు కన్నా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

# యాకూబ్ బీ మృతి కి మట్టా నివాళి



సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.

పట్టణంలోని కల్పతరు రోడ్డుకు చెందిన షేక్ యాకూబ్ బి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆమె మృతదేహానికి పూలమాలవేసి,నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, విజయ సారధి రెడ్డి, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,మార్బుల్స్ రామకృష్ణ,ముస్తఫా,సన్నీ ఇమ్మినేని ప్రసాదరావు, దూదిపాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు



సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభోగంగా జరిగాయి. తెల్లవారుజామునుంది భక్తులు క్యూ లైన్ లో నిలబడి 5 గంటలకే స్వామివారి దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త ఉపన్యాసరత్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తులరామకృష్ణమాచార్య మాట్లాడుతూ,మధు, కైటబుడు అనే ఇద్దరికీ భగవంతుడిచ్చిన మాట ప్రకారం ఉత్తర ద్వారంగా తాను దర్శనమిచ్చి వైకుంఠ ప్రాప్తిని కలగ చేశాడని అలా ఆనాడు జరిగింది అని, ఒక్కసారి భావన చేసి ఉత్తర ద్వారంగా ఈనాడు శ్రీమన్నారాయణ ని ఎవరైతే సేవిస్తారో,వారికి వైకుంఠ ప్రాప్తి కలుగుతుంది అని భగవానుడు మాటిచ్చాడని, అందుకనే ఎప్పుడు గుడికి వెళ్ళినా,వెళ్లకపోయినా కనీసం వైకుంఠ ఏకాదశి నాడైనా ఉత్తర ద్వారంగా భగవంతుడిని సేవిస్తే వాడు మోక్షాన్ని పొందుతాడని ఆయన అన్నారు. ధనుర్మాసంలో వచ్చేటువంటి ఈ వైకుంఠ ఏకాదశి చాలా పవిత్రమైందని,గోదాదేవి అర్చరూపంగా ఉండేటటువంటి భగవానుని ఎలా సేవించాలో,తాను ఆచరించి చూపించిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా మధిర రామాలయంలో పోటెత్తిన భక్తులు



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర రామాలయంలో ఈ రోజున ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం ఐదు గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు భగవంతుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో, దేవాలయ సిబ్బంది అర్చకులు సౌకర్యాలు కలగ చేసినారని ఆలయ సిబ్బంది తెలిపారు.

# ఖమ్మం మార్కెట్ చైర్మన్ గా మలీదు హైమావతి కి ఇవ్వాలి

**-ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె అబ్బాస్ బేగ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత పూర్తిగా సంవత్సరం అయింది. కాంగ్రెస్ పార్టీ కి అధికారం లేకపోయినా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చిన కార్యకర్తలకు మంచి గుర్తింపు ఇవ్వాలి. ఖమ్మం అసెంబ్లీలో రఘునాథపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడుపుతూ ప్రజల్లో కార్యకర్తలతో మంచిగా గుర్తింపు ఉన్న కుటుంబం ఎన్నో సంవత్సరాలు సర్పంచ్ గా జడ్పీటిసిగా ఖమ్మం అర్బన్ లో మంచి గుర్తింపు ఉన్న ఫ్యామిలీ మలీదు. కుటుంబం కనుక మా లేదు హేమావతికి ఖమ్మం మార్కెట్ చైర్మన్ గా ఇవ్వాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి న్యాయం చేయాలని కోరుకుంటున్నాను అని కాంగ్రెస్ పార్టీ మీద బద్లాం చేసి కాంగ్రెస్ పార్టీకి నిందా లేసి బి ఆర్ ఎస్ పార్టీ లో ఉండి కాంగ్రెస్ కార్యకర్తలు మీద దౌర్జన్ చేసే వాళ్ళకి ఈ రోజున మార్కెట్ కమిటీ చైర్మన్గా పేరు వస్తుంది. దీన్ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఖండిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మలీద్ హైమావతి కి మార్కెట్ చైర్మన్ పదవి కచ్చితంగా ఇచ్చి తీరాలని. సిటీ మైనారిటీ అధ్యక్షులు కోరారు. అలా జరగకపోతే సరేనా న్యాయం కోసం ఏఐసి ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని అన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

**-సుమారు 1.5 లక్షల మేర ఆస్తి నష్టం ఆర్థిక సహాయం అందజేసిన మువ్వా.**



**సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ పూరిల్లు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన అయినంపూడి కాంతమ్మ భర్తతో కలిసి కూలి పనులకు వెళ్ళింది. మధ్యాహ్నం సమయంలో ఇల్లు దగ్ధం అవుతుండగా చుట్టుపక్కల వారి గమనించి వారికి సమాచారం అందించారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం లేకుండా సుమారు 1.5 లక్షల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. చుట్టుపక్కల వారు గమనించి ఫైర్ స్టేషన్ కి సమాచారం ఇవ్వటంతో కొంతమేరకు కాపాడగలిగినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు వారి దగ్గరికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే సమయానికి కచ్చితంగా ప్రభుత్వం తరఫున ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట దొడ్డ రాజేంద్రప్రసాద్, కిషోర్,మట్టా ప్రసాద్,నాని రాజేష్,కొత్తూరు కోటేశ్వరరావు,ధారావత్ నాగరాజు,సతీష్,శివ,సాయి సాంబ,యాకోబు,వేణు రామచందర్ తదితరులున్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి



**-అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజలి**

**-రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు**

**-ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలో మ్యాపింగ్ చేయాలి**

**-ఎన్.హెచ్. పై ప్రమాదం జరిగితే 1033 సంప్రదించాలి**

**-ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డు ఉండాలి**

**-రద్దీ ఉన్న ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలు తొలగింపు**

**-రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశంలో అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ సంబంధిత బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని జాతీయ రహదారులు, మెయిన్ రోడ్డులలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను మార్క్ చేసుకొని, ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలి అనే విషయమై మ్యాపింగ్ చేయాలని, యాక్సిడెంట్ స్పాట్ సమీపంలోని ఆసుపత్రులలో కనీస అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 1033 కు ఫోన్ చేయాలని, దీనిపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆర్టీసీ బస్సులు బస్ స్టాప్, బస్ బే ల వద్ద ఆపేలా డ్రైవర్లకు సూచనలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రభుత్వంలోని డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ వచ్చేందుకు ఆటో అడ్డ వద్ద ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలు ఉంటే వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, డిపిఓ ఆశాలత, డిఎం & హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్టీవో వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాసులు, విద్యా శాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డా. రాంబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘురాం ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా క్రీస్తుజ్యోతిలో సిల్వర్ జూబ్లీ వేడుకలు..






**-విద్యార్థులే కళాశాలకు అంబాసిడర్లు..**

**-కళాశాల చైర్మన్ సగిలి ప్రకాష్..**

**తల్లాడ, జనవరి 10 (ప్రజా జ్యోతి న్యూస్):**

సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలంటే చదువు ద్వారానే సాధ్యమవుతుందని క్రీస్తు జ్యోతి కళాశాల చైర్మన్, బిషప్ సగిలి ప్రకాష్ సూచించారు. శుక్రవారం తల్లాడ మండలంలోని క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు వైభవపేతంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ కురివి థామస్ అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్య ద్వారానే మనోవికాసం, కుటుంబ నేపథ్యం, సమాజంలో ఎదుర్కొనే ఒడిదొడుకులు, వసుదైక కుటుంబం లాంటి ప్రతి ఒక్క విషయాలను నేర్పుతోందని తెలిపారు. రజతోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నో వేల మందిని ఉన్నత పౌరులుగా, ఉద్యోగాలు కల్పించిన చరిత్ర కళాశాలకు ఉందన్నారు. ఈ వేడుకలకు కారణం విద్యార్థులేనని, వారి తల్లిదండ్రులేనని కొనియాడారు. వారే ఈ కళాశాలకు అంబాసిడర్లని అన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి లోగోలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు గోవా శౌరయ్య, తదితరులను



శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ జే వీయల్ అమల్, యం. సంపత్, మర్శకట్ల శ్రీకాంత్, సిస్టర్ ప్రెన్సి, పాల్గొన్నారు.

# మెట్రో క్యాలెండర్ ను ఆవిష్కరించి సిఐలు










**ఖమ్మం మెట్రో ప్రతినిధి**

మెట్రో ఈవినింగ్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన పోలీస్ స్టేషన్ సిఐలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి సారథులుగా నీతి నిజాయితీ నిర్భతత కలిగి ఉండి ప్రజలతో మమేకమై కలిగి ప్రజలకు ప్రభుత్వానికి నిర్భయంగా వార్తలు రాస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోని మంచి చేసే కార్యక్రమాల్లో పాల్గొని, మంచిగా నిర్భయంగా వార్తలు రాస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రో ప్రతినిధి శీలం వెంకటేశ్వర రెడ్డి, వాయిస్ ఆఫ్ ఆర్ట్స్ ప్రతినిధి నగేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు మెమోరాండం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సహకారంతో ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను నిర్లక్ష్యం చేయడం కారణంగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేయాలని కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వర్ రావు, జిల్లా సీనియర్ నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బోళ్ళ బిక్షపతి , గుత్త వంశి , ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, కొండ గోపి . తురకనూర్ రవీందర్ , గజల శ్రీను, రైతుల పాల్గొన్నారు.



# త్రివేణిలో ముగ్గుల పోటీ










**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సంక్రాంతి పండుగ సందర్భంగా త్రివేణి పాఠశాల ఖమ్మంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే స్త్రీలకు ముగ్గుల పోటీ పురుషులకు పతంగులు తయారు చేయడంలోనూ పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పోటీలో పాల్గొని పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభను ఆవిష్కరించారు. రంగురంగుల పతంగులను తయారుచేసి ఆకాశంలో ఎగరేసి రంగుల మయం చేశారు. పంటలు చేతికొచ్చి రైతులంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ షాపు ను ప్రారంభించిన కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 42వ డివిజన్ లో 23వ నంబర్ రేషను షాపును డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వద్దెబోయిన నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యను సన్మానించిన మోదుగు బాలకృష్ణ..

**తల్లాడ, జనవరి 10 (ప్రజా జ్యోతి న్యూస్):**

రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ నేత ఆర్. కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ కృష్ణయ్య విద్యార్థి విభాగం కార్యదర్శి మోదుగు బాలకృష్ణ కలిశారు. శుక్రవారం తిరుపతిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఆర్. కృష్ణయ్య తిరుపతిలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు రావటంతో ఆయనతోపాటు బాలకృష్ణ కలిసి పలు విషయాలు చర్చించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ముందుండాలని బాలకృష్ణకు సూచించారు.



# ఆధ్య జన్మదినం సందర్భంగా కుర్చీలు అందించడం సంతోషం..

**-మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత..**



**తల్లాడ, జనవరి 10 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన మారెళ్ళ శ్రీహర్ష, సౌమ్య దంపతుల కుమార్తె ఆధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 10,000 విలువ చేసే కుర్చీలను అందించారు. వీటిని గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత చేతుల మీదుగా పాఠశాలలో ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మోహన్ రావు, మారెళ్ళ, దొడ్డ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహమ్మద్ రియాజుద్దీన్ కి ఘనంగా సన్మానం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

విశ్వహిందీ దివస్ అంతర్జాతీయ హిందీ దినోత్సవం కార్యక్రమాన్ని పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ హిందీ భాషను శ్రద్ధగా నేర్చుకుంటే వివిధ రంగాల్లో ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కబీర్ కే దోహే హిందీ పద్యాలను పాడి వినిపించారు హిందీ భాష గొప్పతనం గురించి వివరిస్తూ విద్యార్థుల చే నృత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయుడు మహమ్మద్ రియాజుద్దీన్ ను ప్రధానోపాద్యాయురాలు జ్యోతి ఉపాధ్యాయ సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు.

# ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను తొలగించండి.

-ఏ ఈ కి వినతి పత్రాన్ని అందించిన గ్రామస్తులు.




తిరుమలయపాలెం, జనవరి 10, ప్రజాజ్యోతి :

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పక్కనే 3 పేస్ 25 కిలో వాట్స్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ అధికారులు కొన్ని నెలల క్రితం అక్కడ ఏర్పాటు చేశారు. ఆ ట్రాన్స్ఫార్మర్ పాఠశాల పక్కనే ఏర్పాటు చేయడం వలన అప్పుడప్పుడు వాటి నుండి వచ్చే మెరుపుల వల్ల పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని, పక్కనే అంబేద్కర్ స్టేజిపై ఆడుకుంటున్న సమయంలో కూడా పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, అందుకనే ఆ ట్రాన్స్ఫార్మర్ అక్కడ నుండి వెంటనే తొలగించాలన్నారు.అది కేవలం ఒకరిద్దరికి మాత్రమే ఉపయోగపడుతుందని, విశాలంగా ఉన్న ప్రదేశాలలో మనుషులకు దూరంగా ప్రమాదాలు జరగకుండా దాన్ని ఏర్పాటు చేయాలని బచ్చోడు సబ్ సెంటర్ పరిధిలోని ఏఈ మహేష్ కి గ్రామస్తుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు, సామ వెంకట రెడ్డి, గుజ్జ నాగులు, పల్లె వెంకన్న , కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు











-నేలకొండపల్లిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి మాధురి

-కూసుమంచిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి శ్రీలక్ష్మి రెడ్డి

-ఒక్కో మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు

పాలేరు జనవరి10 ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ దీక్ష కు మద్దతుగా.

-మండల కేంద్రంలో రైతు దీక్ష.

పాలేరు జనవరి10 ప్రజా జ్యోతి

రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ కు మద్దతుగా.. శుక్రవారం మండల కేంద్రంలో సీపిఎం, తెలంగాణ రైతు సంఘంల ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వల్ల వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షేమంలో నెట్టబడుతున్నారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి దేశంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయం చేసే రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని,అలానే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలానే 46 రోజుల నుండి వ్యవసాయ పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనేరీ లో 46 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని



గంగాధర్, శీలం గురుమూర్తి, రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, గన్య నాయక్, పాపయ్య, బడేటి శీను, ఉపేందర్, మాధవరావు, రవి, వెంకన్న, కట్టా రంగయ్య, రాధాకృష్ణ ,వెంకటయ్య,రూప్లా నాయక్, నవీన్, సంఘీభావంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య, వీరయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది ఎం.వి.ఐ జొన్నలగడ్డ.





**సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.**

అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది,కనుక ద్విచక్ర వాహనదారులంతా హెల్మెట్ ధరించాలని, సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జొన్నలగడ్డ శ్రీనివాస రావు అన్నారు. జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను స్థానిక త్రివేణి పాఠశాలలో శుక్రవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యము గల వారిని మాత్రమే బస్సు డ్రైవర్లుగా నియమించాలని, విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొందిన తర్వాత,వాహనాలు నడపాలని,విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సిగ్నల్ లైట్లు ,హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రయోజనాలు గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అతివేగం అనర్ధానికి దారితీస్తుంది అని అన్నారు. రహదారి భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని ఉన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని సూచించారు . నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు సెల్ ఫోన్ తో పెడ దోవ పడుతున్నారని, సమాజంలో మంచిని ఆశించి,చెడును వదిలివేసి, ఉన్నత లక్ష్యాలతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఒక గోల్ పెట్టుకుని చదివితే విజయం మనదే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , త్రివేణి పాఠశాల నిర్వాహకులు వంశీ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలలో ఆయన పాల్గొని చిన్నారులతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


# ముక్తిదాయకం. వైకుంఠ ద్వార దర్శనం



-ముక్కోటి ఏకాదశికి జీళ్ళచెర్వులో పోటెత్తిన భక్తులు
-వేకువజామునే 4 గంటలకే తరలి వచ్చిన భక్తులు
-రాత్రి వరకు కొనసాగిన భక్తుల తాకిడి
-స్వామి వారిని దర్శించుకున్న 20వేల మంది భక్తులు
-భక్తుల సౌకర్యార్థం మెరుగైన ఏర్పాట్లు

**పాలేరు జనవరి 10 ప్రజా జ్యోతి**







ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని జీళ్ళచెర్వు లోని వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తజన సందోహంతో కిటికిటలాడింది. వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం జీళ్ళచెర్వు కు తరలివచ్చారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు శుక్రవారం వేకుగామున 4 గంటల నుంచే పోటెత్తారు. వేకువజామున 3 గంటలకే సుప్రభాతం, ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు క్యూ లైన్లు భారీ జన సందోహంతో కిటకిటలాడాయి. దాదాపు 20 వేలకు పైగా భక్తులు శ్రీవారిని దర్శించుకుని ఉత్తర ద్వార ప్రవేశం చేశారు. ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమ్రోగాయి. వైకుంఠ ద్వారం చేసుకున్న భక్తులు తన్మయత్వం చెందారు. అర్చకులు ఉత్సవ విగ్రహాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో జగన్మోహన్ రావు, అర్చకులు చిలకమర్రి స్వామినాద్, చిలకమర్రి అప్పలాచారి,జీళ్ళచెర్వు గ్రామ యువత, ఆలయ సిబ్బంది భక్తుల సేవలో తరించారు.

# సంపదలు ఇచ్చే వ్రతం... "శ్రీ వ్రతం"

-ప్రవచనకర్త: నల్లాన్ చక్రవర్తుల సీతారామానుజాచార్య



**పెనుబల్లి, జనవరి 09, (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండల పరిధిలోని మండలపాడు గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు గురువారం తిరుమల తిరుపతి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ప్రవచనకర్త నల్లాన్ చక్రవర్తుల సీతారామానుజాచార్య స్వామి భక్తులకు ప్రవచనాన్ని భోదించారు. ఈ సందర్భంగా సీతారామానుజాచార్య ప్రసంగిస్తూ మనుషులను మంచి మార్గం వైపు నడిపిస్తూ, అందరూ కలిసికట్టుగా సమాజంలో సంఘజీవిగా ఎలా ఉండాలో ఆనాడు గోదాదేవి ఆచరించి మనకు అందించిన వ్రతం శ్రీ వ్రతం అని,ఈ వ్రతం భక్తులకు సిరి సంపదలను అందిస్తుందని, దినినే ధనుర్మాస వ్రతం అని అంటారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి



**భానుపురి /జిల్లా కలెక్టర్ కార్యాలయం**

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఎం సిపిఐ యు) రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన ఏడాదికి 12,000 హార్దిక సహాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పోందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలోస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి సమర్పించారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా వేములకొండ పద్మ





ప్రజాజ్యోతి/హైదరాబాద్:

తెలంగాణ కాంగ్రెస్ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఒకటవ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన సమావేశంలో తెలంగాణ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ప్రకటించారు.అనంతరం హైదరాబాదులోని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని మహిళల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి,రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డికి ,పోతు భాస్కర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు.

## పని ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణం

జనవరి 10, ప్రజాజ్యోతి :



పని ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణం పని ఒత్తిడిని తాళలేక ఓ బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన బాచుపల్లి పీఎస్ పరిధిలో జరిగింది. ఏపీలోని పిఠాపురంకు చెందిన కోట సత్యలావణ్య (32)కు అదే ప్రాంతానికి చెందిన బత్తుల వీరమోహన్‌తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. బాచుపల్లిలోని ఎంఎన్ రెసిడెన్సీలో ఉంటున్నారు. లావణ్య బాచుపల్లిలోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తుంటారు. కొన్నాళ్లుగా బ్యాంకులో పని ఒత్తిడి ఉన్నట్లు ఆమె బంధుమిత్రుల వద్ద వాయిపోయిందని సమాచారం. ఈ క్రమంలో భవనం పైనుంచి దూకడంతో ఆమె మృతి చెందారు.

## తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



పెనుబల్లి, జనవరి 09, ప్రజాజ్యోతి:

పెనుబల్లి మండల పరిధిలోని మరలకుంట గ్రామంలో గురువారం తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ యాదవులకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేస్తున్నదని అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి యాదవ కురుమల వల్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న నెరవేర్చడం లేదని విమర్శించారు. జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ పథకంలో మూడేళ్ల క్రితం లబ్ధిదారుల వాటా కింద ఒక్కొక్కరు 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీశారని తెలిపారు. మూడేళ్లుగా డీడీలు దగ్గర పెట్టుకుని అవినీతి జరిగిందని శాఖతో నేటి ప్రభుత్వం వారికి గొర్రెలు ఇవ్వకుండా డీడీలు వాపస్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. అప్పులు చేసి వడ్డీలు కట్టుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండేళ్ల నుంచి గొర్రెల కు నత్తల మందు కూడా ఇవ్వడం లేదన్నారు. పశు వైద్యశాలలో కనీసం మందులు కూడా అందుబాటులో ఉండటం లేదన్నారు. రకరకాల వ్యాధులతో గొర్రెలు చనిపోతున్న పట్టించుకునే నాథుడే లేడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారులపై ఫారెస్ట్ అధికారులు దాడులు ఎక్కువయ్యాయి అన్నారు. నేటికీ ప్రభుత్వానికి యాదవ కురమల సంక్షేమ పట్ల ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికి పశుసంవర్ధక శాఖకు ప్రత్యేకమైన మంత్రి లేరని శాఖకు ప్రత్యేక డైరెక్టర్ ను ఇతర అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల ఉపాధ్యక్షుడు కొప్పుల నారాయణరావు తో పాటు సంగం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్






పెనుబల్లి, జనవరి 09, ప్రజాజ్యోతి :

పెనుబల్లి మండలం వివిం బంజర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో సర్పంచ్ గా పనిచేసిన భూక్య పంతులీ మరియు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇంకా పనిచేసిన భూక్య ప్రసాద్ లు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపె లక్ష్యంగా అడుగులు వేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ మట్టా దయానంద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు మరియు కీసర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవటం జరిగింది. భూక్య పంతులీ, భూక్య ప్రసాద్ లకు మట్టా దయానంద్ కండువా కప్పి సాధరంగా ఆహ్వానిచారు. వీరితో పాటుగా వివిం బంజర గ్రామానికి చెందిన 30 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగాముత్యాలబంజర్ మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా దామోదర్, మేకతోట్టి కాంతయ్య, గోగినేని రమేష్, సత్యం, భూక్య పుల్లయ్య, తేజవత్ బాజీ నాయక్, భూక్య శంకర్ నాయక్, వంగ నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ మెరిట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు









పెనుబల్లి, జనవరి 10, ప్రజాజ్యోతి :

పెనుబల్లి మండల కేంద్రంలోని వివిం బంజర అరుణోదయ మెరిట్ స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు రంగరంగ వైభవంగా జరిగాయి. అరుణోదయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు జోరుగా సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినులు సందడి చేశారు. రంగవల్లులతో పండుగకు కొత్త శోభ తీసుకొచ్చారు. ఏటా సంక్రాంతి పండుగ వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఈసారి కూడా అదే ఉత్సాహంతో తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయాలను గౌరవిస్తూ రంగురంగుల ముగ్గులు, పిండి వంటలు, గాలిపటాల పోటీలు వంటి ఆటలతో అరుణోదయ పాఠశా వర్ణశోభితమైంది. సంక్రాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పల్లె వాతావరణంలో సంక్రాంతి పండుగ వేడుకను కళ్లకు కట్టినట్లు చూపించారు. విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూరి గుడిసెల్లో నివాసం, గంగిరెద్దుల విన్యాసం, పిండి వంటలు, బొమ్మల కొలువులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శంకర్, శ్రీనులు మాట్లాడుతూ సకల సౌభాగ్యాలను కలుగజేసే రైతన్నను మర్చిపోకూడదని, రైతుల కష్టాన్ని గుర్తు పెట్టుకుని వారిని అన్నిరకాలుగా ఆదరించాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.